మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# మోగిన నగారా..



- వచ్చే నెల 30న టీఎస్ అసెంబ్లీ ఎన్నికలు..
- ఐదు రాష్ట్రాలలో వచ్చే నెల 7నుంచి 30వరకు అసెంబ్లీ ఎన్నికలు..
- డిసెంబర్ 3న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం..
- నేతల్లో నెలకొన్న ఉత్కంఠ..

భూత్పూర్, అక్టోబర్ 9,ప్రభాతవార్త : గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న ఎన్నికల సమయం రానే వచ్చింది. తెలంగాణతో సహా దేశంలోని ఐదు రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల కమిషన్ సోమవారం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. సోమవారం మధ్యాహ్నం నుంచి పాతవాటికి తప్ప కొత్తవాటికి అంటే కొత్త పథకాలు,శంకుస్థాపనలకు అడ్డుకట్టవేస్తూ కమిషన్ నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ నేటి నుంచి అమల్లోకి రానుంది. దేశంలోని ఐదు రాష్ట్రాలు (తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మిజోరం) లకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది.



ఎన్నికలు వచ్చే నెల 7న ఆరంభమై 30న ముగిస్తాయి. నవంబర్ 30న తెలంగాణలోని 119అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. నవంబర్ 7న మిజోరం, ఛత్తీస్‌ఘడ్‌లోని కొన్ని స్థానాలకు, 17న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లోని మిగిలిన ప్రాంతాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. 23న రాజస్థాన్, 30న తెలంగాణ రాష్ట్రాలలో ఎన్నికల నిర్వహిస్తారు. తెలంగాణలోని 119స్థానాలకు,రాజస్థాన్‌లో 200, ఛత్తీస్‌ఘడ్‌లో 90,మిజోరంలో 40,మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 230 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలో నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు నవంబర్ 10,నామినేషన్ల పరిశీలన 13,ఉపసంహరణకు 15న ఉంటుందని ఎన్నికల షెడ్యూల్‌లో పేర్కొన్నారు. దీంతో వచ్చే నెల ఎన్నికల మాసంగా పేర్కొనవచ్చు. ఎన్నికల నగారా మోగడంతో నేతల్లో గుబులు ఆరంభమైంది. పార్టీలలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పాలమూరు ఉమ్మడి జిల్లాలోని 14అసెంబ్లీ స్థానాల్లో అధికార పార్టీ అన్ని స్థానాల్లో తన అభ్యర్థుల్ని ప్రకటించగా,ప్రతిపక్ష కాంగ్రెస్ ఒక దేవరకద్రకు తప్ప మిగిలిన అన్ని స్థానాల్లో అభ్యర్థుల్ని ప్రకటించింది. జిల్లాలోనే అత్యంత కీలకమైన దేవరకద్ర స్థానానికి కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థులను ప్రకటించడంలో సమీకణలు జోడించి విశ్లేషిస్తూ క్రోడీకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్థానం నుంచి అధికార పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ముచ్చటగా మూడోసారి గెలిచి హాట్రిక్ కొట్టాలనే తపనతో గడిచిన ఆర్నెళ్లుగా ప్రజల్లో మమేకమై గ్రామగ్రామానికి, ఇంటింటికి తిరుగుతూ కార్యకర్తలు, నాయకులను కలుసుకుంటూ ఏదో కార్యక్రమం పేరిట ఓటర్లను కలుపుకుంటూ వెళ్తున్నారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మాత్రం హాత్ సె హాత్ జోడో అంటూ నాయకులు, కార్యకర్తలు ప్రతి చిన్న అంశం, సంఘటనను తీసుకుని నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తు ప్రజలు, ఓటర్లలో తమ ఉనికిని చాటుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల జిల్లా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది జి మధుసూధన్‌రెడ్డి తన సొంత నియోజకవర్గమైన దేవరకద్ర అసెంబ్లీ స్థానం నుంచి టికెట్ ఆశిస్తూ జిల్లా కేంద్రానికి అతిచేరువలో ఉండి జాతీయ రహదారి కూడలిగా ఉంటోన్న భూత్పూర్‌లో తమ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీని తన భుజాన మోస్తున్నారు. ఇదే స్థానానికి కాంగ్రెస్ జీఎంఆర్‌తో పాటు కాటం, డీఎస్పీ కిషన్ పేర్లను పరిశీలనలో ఉంచింది. పార్టీ రాష్ట్ర అధిష్టానంతో అతి సన్నిహితంగా ఉంటోన్న జీఎంఆర్‌కు దేవరకద్ర టికెట్ కేటాయిస్తుందని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.ఇక బీజేపీ నుంచి పాలమూరు ఉమ్మడి జిల్లాల నుంచి ఇంతవరకు ఒక్క అభ్యర్థిని కూడా ప్రకటించలేదు. ఏదేమైనా ఉమ్మడి పాలమూరు జిల్లాలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న కొత్తగా ఏర్పడిన దేవరకద్ర అసెంబ్లీ నూతన ఒరవడి, కొత్త పోకడలకు శ్రీకారం చుట్టనుందని చెప్పవచ్చు.

## టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలి

కల్వకుర్తి, అక్టోబర్ 9 ప్రభాతవార్త: టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి డీఎస్సీ పోస్టులను పెంచుతూ ప్రతి నిరుద్యోగికి రూ.లక్ష నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారిలు డిమాండ్ చేశారు. విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిరుద్యోగ దీక్ష, కోట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణలో గ్రూప్-1 కొలువులను కోటి రూ.లక్షలకు అమ్ముకుంటున్న దుస్థితికి నిరసనగా విద్యావంతుల వేదిక కల్వకుర్తి ఆధ్వర్యంలో జేపీసీ శిబిరం వద్ద 2వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. 1969 ఉద్యమకారులు బాలయ్య, సుధాకర్, బాలస్వామిగౌడ్, జంగయ్య, గోపాల్, సదానందంగౌడ్‌లు దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి జనార్ధన్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని, ప్రతి నిరుద్యోగికి రూ.1లక్ష నష్ట పరిహారం అందించాలని ఆచారి, తల్లోజు ఆచారిలు డిమాండ్ చేశారు. దీక్షా శిబిరాన్ని మాజీ సర్పంచ్ బ్రుంగి ఆనంద్‌కుమార్, దుర్గ ప్రసాద్, కానుగుల జంగయ్య, కొమ్ము శ్రీను, ఆంజనేయులు మద్దతు తెలిపారు. అనంతరం దీక్ష చేపడు తున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. కార్యక్రమంలో ప్రజా, రాజకీయ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.



దీక్షను విరమింపజేస్తున్న దృశ్యం

## అభివృద్ధికి అండగా నిలవాలి

- 100 మంది బిఆర్ఎస్ లో చేరిక
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 9,ప్రభాత వార్త : వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించే బాధ్యత ప్రజలదని, అభివృద్ధి బాధ్యత మాదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం వనపర్తి మర్రికుంటలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి మంత్రి.నిరంజన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే ఖిల్లా ఘనపురం మండలం ఆగారం గ్రామానికి చెందిన 100 మంది నాయకులు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బాబురావు.. వనపర్తి క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ లో మంత్రి సమక్షంలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు బండారునగర్‌లో రూ.14 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనం ప్రారంభించిన అనంతరం క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు, గోపాల్ పేట, రేవల్లి మండలాల జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన తరగతుల నుండి ధరఖాస్తు చేసుకున్న 86 మంది దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు.. లాంఛనంగా 16 మందికి అందజేశామన్నారు. మీరంతా ఏకపక్ష తీర్పును ఇస్తే నేను సిపాయిలా పనిచేస్తానని అన్నారు. సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్షని, ప్రతి గడపకు సంక్షేమం.. ప్రతి గల్లీలో అభివృద్ధి జరగాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి ప్రభుత్వ పథకం ను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతు న్నాయని,ప్రతి సంక్షేమ పథకం అమల్లో ఎలాంటి పైరవీ లకు తావు లేకుండా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే అర్హులు అయితే వారికి నేరుగా నగదు వారి ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో పాత కొత్త నాయకులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.



మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో పార్టీలోచేరుతున్న నాయకులు



విద్యార్థిని పరామర్శిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

## రోడ్డు ప్రమాద బాధ్యులపై కఠిన చర్యలు

**పాఠశాల విద్యార్థులను పరామర్శించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్**

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 9, ప్రభాతవార్త : మహబూబ్‌నగర్,జడ్చర్ల మార్గంలో కెసిఆర్ అర్బన్ ఎకో పార్క్ సమీపంలోని మలుపు వద్ద ఓ ప్రైవేట్ స్కూల్ బస్సును వెనక నుంచి లారీ ఢీకొని బస్సు బోల్తా పడిన ఘటనలో గాయ పడిన విద్యార్థులను మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ స్థానిక ఎస్వీఎస్ హాస్పిటల్ లో పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. 2014కు ముందు జడ్చర్ల, మహబూబ్‌నగర్ మధ్యన సింగల్ రోడ్డు ఉండడం వల్ల అనేక ప్రమాదాలు జరిగే అనేకమంది మృత్యువాత పడిన ఘటనలు జరిగాయని అప్పట్లో ఈ మార్గంలో ప్రయాణం అంటేనే బిక్కు బిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని మంత్రి గుర్తు చేశారు.నాలుగు వరుసల విశాలమైన రహదారి,రెండు ఆర్ఓబిల నిర్మాణం తర్వాత ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. లారీ బస్సును ఢీకొన్న ఘటన లో బస్సు బోల్తాపడడం వల్ల విద్యార్థులకు గాయాలు అయ్యాయని.. అదృష్టవ శాత్తు పెద్ద ప్రమాదం తప్పిపోయిందని తెలిపారు. విశాలమైన రహదారులు ఏర్పాటుచేసినా.. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వేగ నియంత్రణ పాటించడంతోపాటు సైన్ బోర్డులు, లైనింగ్స్ పెంచేలా చూస్తామన్నారు.రోడ్డు ప్రమాదానికి కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న గువ్వల


## ఎత్తిపోతలతో అచ్చంపేట సస్యశ్యామలం

- ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త: లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో అచ్చంపేట ప్రాంత సస్యశ్యామలమవుతోందని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. అచ్చంపేట ప్రాంతానికి సాగునీరు అందించేందుకు అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి శంకుస్థాపన, పైలాన్‌ను జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గువ్వల అమలతో కలిసి ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశీర్వాదంతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్‌ను సాధించి శంకుస్థాపనకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సమక్షంలో చేయాలనే కోరిక నేరవేరకపోవడంతో నేడు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తుంటే నిజంగా చాలా తక్కువ మందికి అదృష్టం దక్కుతుందని, ఆ అదృష్టం నాకు రావడం సాంకేతికంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కష్టపడి సాధించినటువంటి ఈ ప్రాజెక్టు క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత ప్రభుత్వమే తెలియపరిచిందని, ఎమ్మెల్యే కృషి వల్లే ఈ ప్రాజెక్టుసాధ్యమైందని ప్రభుత్వం తెలిపినట్లు ఆయన వివరించారు. నల్లమల్ల ప్రాంత ప్రజలకు సాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రాజెక్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించాలి

- రాజకీయ పార్టీల సహకరించాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 9, ప్రభాత వార్త : ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటన జారీ చేయబడిన నేటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటన విడుదల రోజు నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని ఎన్నికల కమిషన్ జారీచేసిన నిబంధనలు ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు చేస్తామని,అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ జారీకానుందని,పదవ తేదీ వరకు నామినేషన్ స్వీకరణ,15 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉండగా నవంబర్ 30 వ తేదీన ఎన్నికలు నిర్వహించబడదతాయని తెలిపారు.డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని డిసెంబర్ 5వ తేదీ వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తవుతాయని వివరించారు.వనపర్తి నియోజకవర్గానికి సంబంధించి రిటర్నింగ్ ఆఫీసర్‌గా అదనపు కలెక్టర్ రెవెన్యూ తిరుపతిరావు బాధ్యతులు నిర్వహిస్తానని,ఐడిఓసి భవనమునందు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు.కేరళలో 1962 లో ప్రారంభించబడిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ఆ తర్వాత తెలంగాణలో సైతం ప్రవేశ పెట్టారని వివరించారు.ఎన్నికల ప్రకటన వెలబడిన 24 గంటల సమయంలో ప్రభుత్వ ఆస్తుల పైన,ఆవరణలో ఉండే అనధికారిక పోస్టర్లు ఫ్లెక్సీలు,జెండాలు గోడలు పైన రాతలు వంటివి పూర్తిగా తొలగించబడతాయని వివరించారు.48 గంటల లోపు పబ్లిక్ ఆస్తుల పై ఉదాహరణకు రైల్వే స్టేషన్లు బస్ డిపోలు మొదలైన వాటి పైన ఏర్పాటు చేసిన అనధికారిక ఫ్లెక్సీలను తొలగిస్తారు.అలాగే ప్రైవేటు సంస్థల పై ఎలాంటి అనుమతి లేకుండాఉన్న పోస్టర్లను రాతలను 72 గంటల్లో లోపు తొలగించాలని సూచించారు.ప్రభుత్వ నిధులతో ఇచ్చే ప్రకటనలను,ప్రతికల ద్వారా విడుదల ,చేయటాన్ని ఎన్నికల కమిషన్ నిషేధించింది అన్నారు.జిల్లాలో మంజూరైన అభివృద్ధి పనులలో పనులు ప్రారంభించినవి,ఇంకా ప్రారంభ దశకు చేరుకోని వాటిని గుర్తించి ఎన్నికల నిబంధనల ప్రకారం నిలిపివేయడం జరుగుతుందన్నారు.ఎన్నికలలో విధులు నిర్వహించే ఎఫ్ ఎస్ ,టి.వి ఎస్ టి,వి వి టీ వంటి టీం లు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో కీలక పాత్ర వహిస్తాయనీ తెలిపారు.ప్రజా ప్రతినిధులు కానీ సామాన్య ఓటరు కానీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉలంఘనల పై ఫిర్యాదు చేయావలసి వస్తే సి విజిల్ యాప్ ద్వారా లేదా జిల్లా కార్యాలయంలో ఉండే కంప్లైంట్ మానిటరింగ్ సెల్ లేదా 1950 కి ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని వాటిని రాకార్డు చేసి నిర్ధారిత సమయంలో తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వివరించారు.రాజకీయ పార్టీలు ప్రచారం చేస్తున్న ప్రాంతంలోనే మరో రాజకీయ పార్టీ ఏర్పాటు చేసే ర్యాలీలు సమావేశాలు సభలకు ముందస్తుగా అనుమతి తీసుకుని పోలీసు అధికారులకు సహకరించాలని తెలిపారు.ఈ రోజు నుంచి డిసెంబర్ 5 దాకా కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల ప్రవర్తన నియమావళిక వ్యతిరేకంగా నడుచుకున్న వారికి ఆర్.పి.ఆక్ట్,ఐపిపి చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.ఎన్నికల కమిషన్ ద్వారా ప్రజాప్రతినిధులకు అవసరమయ్యే సర్క్యులర్లను జిల్లా స్థాయిలో తయారుచేసిన పిపిటిలను అవగాహన కల్పించడానికి అందిస్తామని వాటిని కుణ్ణంగా చదువుకోవాలని సూచించారు.బూతు స్థాయి ఏజెంట్లను ప్రజా ప్రతినిధులు వెంటనే నియమించుకొని సమాచారం తెలియజేయాలని సూచించారు.పొలిటికల్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రేవల్లి మండలంలోని బండరాయపాకల, కొంకలపల్లి,శ్రీరంగాపూర్ మండలంలోని నాగరాల పునరావాస కేంద్రలలో మరిన్ని పోలింగ్ కేంద్రాలు కొత్తగా ఏర్పాటు చేయాలని కోరారు.ఎమ్మెల్యే అధికార నివాసంలో ఎలాంటి రాజకీయ సమావేశాలకు అవకాశం ఇవ్వకూడదని లోక్సత్తా పార్టీ ప్రతినిధి నాగరాజ్ కలెక్టర్ ను కోరారు.ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామని రాజకీయ పార్టీ ప్రతినిధులు నిబంధనలు ప్రకారం ఎన్నికల సజావుగా జరిగే విధంగా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పద్మావతి ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మీ అండ ఉంటే గ్రామం మరింత అభివృద్ధి

- బీసీ ఎస్సీ ప్లాట్ల పంపిణీ కార్యక్రమంలో
- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



చిక్కేపల్లి బీసీ ఎస్సీ ప్లాట్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీరం

పానుగల్,అక్టోబర్ 9,ప్రభాత వార్త : మీ అందరి అండ సహకారం ఉంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బీసీ ప్లాట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని బీసీ,ఎస్సి ప్లాట్లను పంపిణీ చేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోని మీ గ్రామాన్ని గ్రామ సర్పంచ్ ఎంపీపీల సహకారంతో ఎంతో ముందుకు తీసుకెళ్లామని అభివృద్ధి మీ కళ్ళ ముందు కనిపిస్తుందని అన్నారు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి నిర్మాణం మీ కళ్ళముందే పూర్తి చేశామన్నారు గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి సంక్షేమ పథకాన్ని అందజేసే బాధ్యత నాడేనన్నారు మీ సహకారం ఉంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మీ తోడ్పాటు అవసరాన్ని అన్నారు.కేసీఆర్ సారథ్యంలో కొల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేశారు అన్నారు.గ్రామంలో అర్హులైన వారికి పట్టాలను పంపిణీ చేశారు.అనంతరం ఇతర పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురికి టిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి సర్పంచ్ గుంత బాలస్వామి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకటయ్య నాయుడు తో పాటు గ్రామ నాయకులు ధనుంజయ్ రెడ్డి,గ్రగామ పార్టీ అధ్యక్షులు వెంకట్రామ్ యాదవ్ రాజారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ, ప్రతాప్‌రెడ్డి,ఎండి ఖాదర్, ధర్మారెడ్డి తో పాటు గ్రామానికి చెందిన ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

## బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

**ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన రెవెన్యూ అదనపు కలెక్టర్**

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 9 ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి 210 వినతులను స్వీకరించారు. అందులో 170 ధరఖాస్తులు ధరణివి, 40 ధరఖాస్తులు పంచాయతీ రాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకకు చెందిన ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్ధేశం వెంటనే చేయాలని సూచించారు. ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ ధరణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత తహసీల్దార్లు ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో కేఎల్ఐ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింగ్‌రావు, సీపీఓ భూపాల్‌రెడ్డి, డీటీ బాల్‌రాజు, ఈడీయం నరేష్, ఎన్ఐసీ హర్షద్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## నాగర్‌కర్నూల్ ఎదుగుదలకు సీఈఓగా పనిచేస్తా..

- 4 మండలాల్లో 430 కిలో మీటర్ల పాదయాత్ర...
- పాదయాత్రకు అపూర్వ ప్రజాధరణ : ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 9 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ ప్రాంత ఎదుగుదలకు ఎమ్మెల్యేగా కాకుండా సీఈఓగా పనిచేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు ఎప్పుడు ముందుంటానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూగోళిక స్వరూప దృష్ట్యా 4 మండలాల్లో 430 కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టానని, పాదయాత్రకు ప్రతి గ్రామంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. గతంలో గ్రామాల్లో ఎమ్మెల్యేలు పర్యటిస్తే ప్రజలు తిరుగుబాటు చేసేవారని, నేడు ఎమ్మెల్యేగా నేను చేసిన అభివృద్ధిని స్వాగతిస్తూ గిరిజనులు వారి సంప్రదాయ బద్దంగా తీజ్ మొలుకలతో స్వాగతం పలికారని, అంతే కాకుండా మహిళలు బోనాలు, బతుకమ్మలతో, అన్ని వర్గాల ప్రజలు తమ సంప్రదాయాల ప్రకారం స్వాగతాలు పలికారన్నారు. పాదయాత్రలో ప్రధానంగా 2 సమస్యలు వినిపించాయని, ఫించన్లు రావడం లేదని, మరోకటి గృహలక్ష్మి క్రింద ఇల్లు మంజూరు చేయాలని కోరారని ఆయన తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి వైద్య కళాశాల తీసుకొచ్చానని, ఐటీ రంగం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇంజనీరింగ్ కళాశాల, అగ్రీకల్చర్ బీఎస్సీ కళాశాలలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడు కర్షకుడిగా, శ్రామికుడిగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుందాం!

**-బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి**



సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

**వెల్దండ, అక్టోబర్9 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆచారి మాట్లాడుతూ విశ్వకర్మలపై ప్రధాని మోడీకి అమితమైన ప్రేమ ఉందని, వారందరు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ పథకం ప్రవేశ పెట్టారన్నారు. ఈ పథకం ద్వారా విశ్వకర్మలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వై.శేఖర్‌రెడ్డి, వై.విజయేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బాలస్వామి, చక్రవర్తి, శ్రీనివాసాచారి, రామస్వామితో పాటు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన నాయకులతో కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్9 ప్రభాతవార్త:** బిజినపల్లి మండలం లట్టుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ నేత, డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు పనిచేస్తామని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులే లబ్ధి పొందారు కానీ సామాన్య ప్రజానీకానికి ఎటువంటి లబ్ధి చేకూరలేదన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు చరమగీతం పాడి కందనూలులో కాంగ్రెస్ జెండాను ఎగురేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన వారిలో, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## దర్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 09 ప్రభాతవార్త:** బిజినపల్లి మండలంలోని పాలెం గ్రామంలో సోమవారం ఉదయం హజ్రత్ సయ్యద్ హబీబుల్ హక్ ఖాద్రీ దర్గాను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక ఫాతిహా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రూ.25లక్షలతో దర్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.



దర్గాలో ప్రత్యేక ఫాతిహా కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

మత సామరస్యాలకు ప్రతీకగా దర్గా నిలుస్తోందని, ప్రతి ఒక్కరు దర్గాను దర్శించుకుంటారన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ముస్లిం సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, దర్గా కమిటీ సభ్యులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఉప్పల

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 09 ప్రభాతవార్త:** హైదరాబాద్ లోని ఎర్ర మంజిల్‌లో మిషన్ భగీరథ కార్యాలయంలో మిషన్ భగీరథ ఈఎన్‌సీ కృపాకర్‌రెడ్డి సమక్షంలో సోమవారం ఉదయం 11 గంటలకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా ఉప్పల వెంకటేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా



ఉప్పల వెంకటేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ చైర్మన్‌గా వ్యవహరి స్తున్న మిషన్ భగీరథకు వైస్ చైర్మన్‌గా నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. అనంతరం పదవి బాధ్యతలు చేపట్టిన ఉప్పల వెంకటేష్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరణకు కృషి చేయాలి



ఫిర్యాదులను పరిశీలిస్తున్న ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి

**వనపర్తి క్రైం, అక్టోబర్9, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి బాధితులకు అండగా ఉండాలని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి సూచించారు. సోమవారం ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల పై వెంటనే స్పందించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసే అంశంలో వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలని పేర్కొన్నారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భూ తగాదాలు 06, భార్యాభర్తల పిర్యాదులు 04, పరస్పర గొడవలు 03 మొత్తం 13 పిర్యాదులు వచ్చినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## జోగికుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బైటిపులి బన్ని నియామకం



**దేవరకద్ర, అక్టోబరు9 ప్రభాతవార్త:** తెలంగాణ జోగి కులసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఉమ్మడి జిల్లా అధ క్షుడిగా దేవరకద్ర మండలం మీన్గవానిపల్లికి చెందిన బైటిపులి బన్నిని ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఏకగ్రీవంగా నియమించారు. హైద్రాబాద్‌లో ఇటీవల జరిగిన సమావేశంలో బైటిపులి బన్నిని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ఈ నెల 8న మీన్గవానిపల్లిలో జరిగిన సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా ఎన్ను కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యంఎస్ నరహరి, కార్యదర్శి వెంకటేశ్, మల్కపల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైటిపులి బన్ని మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు పదవిని ఇచ్చిన సంఘం కాష్ట్ర కార్యవర్గ సభ్యులకు బన్ని కృతజ్ఞతలు తెలిపారు. వాళ్ళకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని బన్ని అన్నారు.

# రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

**- సింగిల్‌విండో చైర్మన్ కుడుముల సురేందర్‌రెడ్డి**

**వంగూరు, అక్టోబర్9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సింగిల్‌విండో కార్యాలయాలను బలోపేతం చేస్తుందని రంగాపూర్ సింగిల్‌విండో చైర్మన్ కుడుముల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వంగూరు మండలం రంగాపూర్ గ్రామంలో సింగిల్‌విండో కార్యాలయానికి మంజూరైన రూ.30లక్షల నిధులతో కార్యాలయ ఆవరణలో నిర్మించిన గోదాం కార్యాలయం కంపౌండ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వ్యవసాయాభివృద్ధి కోసం పెట్టుబడి సహాయం క్రింద ఎకరాకు రూ.6వేలు అందించడంతో పాటు ఎరువులు, విత్తనాలను సబ్సిడీ ద్వారా అందిస్తూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ సహకార కేంద్రాల ద్వారా కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు బాసటగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, వైస్ ఎంపీపీ



సింగిల్ విండో గోదాం కంపౌండ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

సంధ్యా నర్సింహ్మారెడ్డి, సర్పంచ్ చింత ఝాన్సీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులిజాల కృష్ణారెడ్డి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు గణేష్‌రావు, నరేందర్‌రావు, ఎంపీడీఓ విజయ్‌భాస్కర్, నాయకులు శ్రీపతిరావు, ప్రవీణ్‌రెడ్డి, బాలస్వామి, ఎల్లగౌడ్, పర్వతాలు, రవి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సీఈఓ విష్ణుమూర్తి తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలు..

# పరిష్కరించాలని క్యాంప్ కార్యాలయం ముట్టడి

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలో మధ్యాహ్న భోజన పథక కార్మికులు కల్వకుర్తి ఎంఈఓ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకొని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన జీతం 16 నెలలుగా ఇవ్వడం లేదని, 9, 10వ తరగతులకు సంబంధించిన బిల్లులు సంవత్సరం దాటిన ఇప్పటి వరకు ప్రభుత్వానికి 10 రోజుల నుంచి నిరసన తెలియజే స్తున్నప్పటికి చీమ కుట్టినట్లు కూడా లేదని ఆరోపించారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ సంవత్సరానికి 2 జతల కాటన్ దుస్తులతో పాటు



వినతి పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

బేషరుతుగా ప్రభుత్వమే వడ్డీ లేని బ్యాంకుల్లో రుణాలు అందించాలన్నారు. ఉద్యోగ భద్రత, పెంచిన జీతం వెంటనే చెల్లించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్మికుల సమ్మెకు మద్దతుగా సీఐటీయూ జిల్లా వివిధ సంఘాల నాయకులు ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కే. వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎపీ మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్పెషల్ నాలెడ్జ్ పర్సన్ కుడుముల మనోహర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ, శాంతమ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, నిర్మల, లక్ష్మి, భారతమ్మ, అన్నపూర్ణ, కమలమ్మ తదితరులు ఉన్నారు.

# దళిత, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలను అర్హులకు ఇవ్వాలి

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి**

**కల్వకుర్తి, అక్టోబర్ 09 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రవేశ పెట్టిన దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలను కేవలం బీఆర్ఎస్ కార్యకర్తల కొరకు మాత్రమే పెట్టినట్లుందని, రాష్ట్ర ప్రభుత్వం ఖాజానా నుంచి తీసి అవి బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇవ్వడం దారుణమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అర్హులైన వారికి పథకాలు అందేలా చూడాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలు గ్రామాల్లో, పట్టణాల్లో నిజమైన పేద వారిని గుర్తించకుండా బీఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

గుర్తించిన వారికే పథకాలు ఇవ్వడం సిగ్గుచేటుకరమని, ఎంపిక చేసిన లబ్దిదారులను రద్దు చేసి కొత్తగ లబ్దిదారులను గ్రామాల్లో పట్టణాల్లో గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పుస్తకాల రాహుల్, పాండుగౌడ్, శ్రీధర్‌రెడ్డి, జంగయ్య, బాలరాజు తదితరులు ఉన్నారు.

# బీజేపీ జెండావిష్కరణ చేసిన శ్రీకాంత్ భీమా

**అచ్చంపేట, అక్టోబర్ 09 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా ప్రత్యేక పూజలు నిర్వహించి రంగాపూర్ తాండలో బీజేపీ జెండావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనలో గ్రామాలు, పట్టణాలు దేశ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్నాయని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం రూ.9లక్షల కోట్ల నిధు లను అందించిందని ఆయన పేర్కొన్నారు. అయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5



లక్షల ఆరోగ్య భద్రతను కల్పిస్తున్న ఘనత ప్రధాని మోడీకి దక్కిందన్నారు. ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు లేవని, కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎంతో ఘోస పడ్డారని, బీఆర్ఎస్ పాలనలో రైతులు, నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలను పథకాల పేరుతో మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో బీజేపీ అఖండ విజయం సాధించబోతుందని, తెలంగాణలో అధికారం చేపట్టేది డబుల్ ఇంజన్ సర్కార్‌దేనన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు, రేణయ్య, బాలకృష్ణయాదవ్, పత్యానాయక్, కమల, జ్యోతి, రమేష్, కృష్ణా, శంకర్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

# వైకుంఠధామాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**భూత్పూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి అతిచేరువలో ఉండి జాతీయ రహదారి-44కు కూడలిగా ఉంటూ గ్రామపంచాయతీ నుంచి మున్సిపల్ పట్టణంగా రూపాంతరం చెంది మున్సిపాలిటీ ఏర్పడిన అనతికాలంలోనే జాతీయ స్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డులు దక్కించు కున్న భూత్పూర్ స్థానికులతో పాటు సెటిలర్స్‌కు నివాసయోగ్యంగా ఉంటూ వస్తోన్న భూత్పూర్‌లో అన్ని వర్గాలకు శ్మశానవాటికలు ఉన్నప్పటికి సెటిలర్స్‌కు, పట్టణంలోని కొన్ని వర్గాల వారికి శ్మశానవాటిక(వైకుంఠధామం) చాలా ఏళ్లుగా లేకుండా పోయింది. వైకుంఠధామం లేనందున కొంత మంది ముఖ్యంగా సెటిలర్స్ ఎవరేని కాలం తీరి చనిపోతే దహనసంస్కారాలకు తావే లేకుండా పోయిందని పలువురు పట్టణ ప్రథమపౌరుడైన మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే



భూత్పూర్‌లో వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, కమిషనర్ నూరుల్ నజీబ్ , కౌన్సిలర్లు

దృష్టికి తీసుకువెళ్లగా వైకుంఠధామం అత్యవసరమని భావించిన నేతలు పట్టణానికి కిలోమీటర్ దూరాన ఉన్న కత్తిగాని చెర్వు వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో అత్యాధునపికంగా వైకుంఠధామాన్ని నిర్మించారు. కాగా ఎన్నికల షెడ్యూల్ వెలువడ కంటే ముందు సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, మేనేజర్ అశోక్‌రెడ్డితో పాటు కౌన్సిలర్లుస్థానిక నేత లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఒకటవ వార్డ్ కౌన్సిలర్ బాలకోటి, రెండో వార్డు వసంత గోపాల్, మూడో వార్డు కౌన్సిలర్ తూము శ్రీనివాస్‌రెడ్డితో పాటు ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, ఆకుల వెంకటయ్య, మూస సాయిలుతో పాటు నాయకులు సత్తూర్ నారాయ ణగౌడ్, మూస బాలస్వామి, బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, గడ్డం యాదయ్య, అమిస్తాపూర్ వెంకటేష్, సత్తూర్ అశోక్‌గౌడ్, డీలర్ నర్సింహ, కోఆప్షన్ సభ్యులు అజీజ్, జాకీర్, మాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేత

**వెల్దండ, అక్టోబర్ 09 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేలకు అందజేస్తున్న గృహలక్ష్మి పథకాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌తో కలిసి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ప్రొసిడింగ్ కాపీలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3లక్షలతో ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశాన్ని కల్పించారు. ఇట్టి అవకాశాన్ని లబ్దిదారులుసద్వినియోగం చేసుకొని తర్వితగతిన నిర్మించుకో వాలన్నారు. కార్యక్రమంలో జైపాల్‌నాయక్, క్యాసారపు వెంకటయ్య, గోపాల్ నాయక్, దేవేందర్, శేఖర్, వెంకటేష్ ముదిరాజ్, పిల్లి దేవేందర్, గణేష్, నిరంజన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ప్రొసిడింగ్స్ అందజేస్తున్న దృశ్యం

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**కల్వకుర్తి, అక్టోబర్ 09 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 19వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్, వైస్ చైర్మన్ షాహేద్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధికి అన్ని విధాలకు కృషి చేస్తానన్నారు. కాలనీల్లో చేపట్టే సీసీ రోడ్ల పనులను నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముజ్జు, నాయకులు సాధిక్, షకీల్, కలీం, అలీం, సాబేర్, బ్రహ్మం, గణేష్, హిమాయత్, ఖాలేద్, శ్రీనివాసులు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఇటిక్యాల రైల్వే స్టేషన్‌లో హంద్రీ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల

**ఇటిక్యాల, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఇటిక్యాల రైల్వే స్టేషన్‌లో నేటి నుంచి కర్నూల్ రైల్వే స్టేషన్ నుంచి ఉదయం కాచిగూడ కు వెళ్లే హంద్రీ ఎక్స్‌ప్రెస్ రైలును నిలుపుదల చేస్తున్నట్లు రైల్వే శాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేవాలు వచ్చినట్లు స్టేషన్ మేనేజర్ భగీరథ మీనా తెలిపారు. ప్రతి రోజు కర్నూల్ నుంచి ఉదయం 5.30 గంటలకు సికింద్రాబాద్‌కు బయలుదేరి సాయంత్రం కాచిగూడ నుంచి 5.10 ని॥లకు కర్నూల్‌కు బయలుదేరి ప్రయాణిస్తుంది. ఈ సమయంలో హంద్రీ ఎక్స్‌ప్రెస్ రైలు ఇటిక్యాలలో ఉదయం 6.09 ని॥లకు, రాత్రి కర్నూల్ వెళ్లే సమయంలో 8.14 ని॥లకు ఇటిక్యాల రైల్వే స్టేషన్‌లో నిలుపుదల ఉన్నట్లు స్టేషన్ మేనేజర్ తెలిపారు. ప్రజల విన్నపం మేరకు రైల్వే శాఖ ఉన్నతాధికారులు హంద్రీ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల చేసేందుకు ఉత్తర్వులు వచ్చాయని మేనేజర్ తెలిపారు. రైల్వే శాఖ ఉన్నతాధికారులు ప్రజల కోరిక మేరకు ఇటిక్యాల రైల్వే స్టేషన్‌లో హంద్రీ ఎక్స్‌ప్రెస్ రైలునునిలుపుదల చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో పాటు ఇటిక్యాల, రాజోలీ, వడ్డెపల్లి, మల్దకల్ మండలాలచుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు హైదరాబాద్‌కువివిధపనులనిమిత్తంవెళ్లి తిరిగివచ్చే అవకాశం ఉంటుందన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి


**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్**



**వెల్దండ, అక్టోబర్ 09 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకే తప్ప అధికార పార్టీకి చెందిన కార్యకర్తలకు ఇవ్వకుండా సరైన లబ్దిదారులకు అందించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ అన్నారు. మండల కా ంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహ సీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీ ఆర్ ఎన్నికల్లో ప్రజల ఓట్లు దండుకోవడానికే పథకాలను ప్రవేశ పెట్టారని, నిజమైన లబ్ధిదారులకు కాకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే అందిస్తున్నా రన్నారు. ఆశపెట్టి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ప్రభుత్వంపై దుయ్య బట్టారు. కార్యక్రమంలో యువజన రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, కిసాన్‌సెల్ అధ్యక్షులుపర్వత్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, హామీద్, కొండలు తదితరులు ఉన్నారు.

## మన్యంకొండలో వీరభద్రస్వామి ఉత్సవాలు ప్రారంభం

**దేవరకద్ర, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మన్యంకొండ అనుబంద దేవాలయమైన శ్రీవీరభద్రస్వామి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైబవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వస్వామిక్షేత్రపాల కుడైన వీరభద్ర స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో బాగంగానే ఈ ఏడాది కూడ స్వామివారి ఉత్స వాలకు దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా స్వామి వారి సన్నిధిలో రుద్రాభిషేకం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవస్థానం చైర్మెన్ అళహరి మధు సూధన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజు, పూజారుల అధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. అలాగే మ ంగళవారం తెల్లవారుజామున జరిగే అగ్నిగుండం పూజా కార్యక్రమానికి కూడ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మన్యంకొండ వీరభద్రస్వామి దేవస్తానాన్ని రంగురంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర, అక్టోబరు9 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు సోమవారం రైతులు విక్రయానికి 8 కింటాళ్ల ఆముదాలను తీసుకవ చ్చారు. అయితే అత్యధికంగా కింటాల్ ఆముదాలకు రూ.5429 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.5419 ధర పలికింది. అలాగే 43 కింటాళ్ల హంసధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అత్యధికంగా కింటాల్ హంసధాన్యానికి రూ.2029, అతితక్కువగా రూ.1995 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఆలన్న రావాలి.. కారు గెలువాలి

**-ఎమ్మెల్యేగా మళ్ళీ ఆల గెలువాలని దేవరకద్రలో అటోయూనియన్ సభ్యుల పూజలు**



**దేవరకద్ర, అక్టోబరు9 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలువాలని సోమవారం దేవరక ద్రలో మండల అటోయూనియన్ అధ్వర్యంలో దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యంపీపీ కుర్వ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ అదేశాను సారం మండల శ్రీ వీరగురుఅటో యూనియన్ సభ్యుల అధ్వర్యంలో స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్య దేవస్థానంలో పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటోయూనియన్ అధ్యక్షుడు కుర్వ రాము, ప్రధాన కార్యదర్శి కోట్ల రామకృష్ణ, ఉపాధ్యక్షుడు గోవిందు, సలహా దారులు మల్లేశ్, శ్రీధర్‌రెడ్డి, సత్తి, నవీన్, రాజు, రెడ్డప్ప, సాంసన్, రాజశేఖర్, రాజ, బద్రి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## కోయిల్‌సాగర్‌లో నిలుకడగా నీటిమట్టం

**-ప్రాజెక్టులో 31.10 ఫీట్ల నీరు -అమకట్టుకు కొనసాగుతున్న నీటిసరఫరా**

**దేవరకద్ర, అక్టోబరు9 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిలసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం సోమవారం నిలుకడగా ఉంది. జూరాల నుండి కోయిల్‌సాగర్‌కు మళ్ళీ రెండు రోజుల క్రితం నీటిసరఫరాను ప్రారంభించారు. అలాగే ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు కుడి, ఎడమ కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగుతూ ఉంది. దీంతో ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడం, ప్రాజెక్టు నుండి నీరు ఆయకట్టుకు వెళ్ళడంతో ప్రాజెక్టులో నీరు నిలుకడగా ఉండటానికి ఆస్కార మేర్పడింది. ప్రాజెక్టులో నీటిమట్టం 31.10 ఫీట్లు ఉంది. ప్రాజెక్టు నీటి నిల్వాస్థామత 32.5 ఫీట్లు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్9, ప్రభాత వార్త:** జిల్లా కేంద్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇండ్ల స్థలాలు కేయించాలని బిజెపి నాయకులు సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్.తేజస్ నంద్ లాల్ పవర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ



పట్టణ అధ్యక్షులు బచ్చురాం మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు కేటాయించిన ఇండ్ల స్థలాల కేటాయింపులో కొందరికి అన్యాయం జరిగిందని, అందరికి వచ్చేలా చొరవ తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, సుమిత్ర తదితరులు ఉన్నారు.

## చట్ట సభల్లో బేడ బుడగ జంగాలకు ప్రాధాన్యత కల్పించాలి



విలేకరులతో మాట్లాడుతున్న బేడ బుడగ జంగాల సంఘం నాయకులు

**పానుగల్,అక్టోబర్ 9,ప్రభాతవార్త:** జనాభా దామాషా ప్రకారం బేడ బుడగ జంగాలకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని బేడ బుడగ జంగాల హక్కుల రిజర్వేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గగన వెంకటస్వామి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యమ సమయంలో చేసిన వాగ్దానాలను సీఎం కేసీఆర్ మరిచిపోయారన్నారు కేవలం మమ్మల్ని ఓట్ల కోసమే పరిమితం చేశారన్నారు చట్టసభల్లో బుడగ జంగాలకు కేవలం ఒక్క సీటుకూడా కల్పించకపోవడం దురదృష్టకరమని వాపోయారు సమాజంలో టెక్నాలజీ పెరగక ముందు బుడగజంగాలు అయిన మేము వేషాలు వేసుకొని తాంబూర చేతబట్టి బుడగ కథలు చెబుతూ ఉద్యమ సమయంలో కూడా అనేక పాత్రలు పోషించామన్నారు ఉద్యమ సమయంలో అనేక మంది బుడగజంగాలు అమరవీరులయ్యారన్నారు ప్రాణాలు తీయించిన అమరవీరులకు నేటికీ ఉద్యోగ కల్పన కూడా జరగలేదన్నారు ఎస్సీ కుల ప్రాతిపదికన 59 ఉప కులాలు ఉండగా బుడగజంగాలను వేరు చేసి నేటికి ఏ ఒక్క పథకంలో కూడా భాగస్వాములను చేయలేదన్నారు దళిత బంధు పథకాలు కొంతమంది మాదిగలకు మాత్రమే పరిమితం అయ్యాయని ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు.అలాగే ఉద్యమ సమయంలోబుడగజంగాల కళాకారులకు పెన్షన్ తో పాటు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు కోరారు.ఎస్సీ కార్పొరేషన్ ప్యాకేజీ ఏర్పాటు చేయడంలో గృహలక్ష్మిలో భాగంగా మూడు లక్షలు కాకుండా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని వారు కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ప్యాకేజీని ఏర్పాటు చేయాలని అలాగే గృహలక్ష్మిలో భాగంగా మూడు లక్షలు కాకుండా ఐదు లక్షల రూపాయలు గృహానికి కేటాయించాలని వాటితో పాటుగా బుడగజంగాలకు మండలంలో ఒక కమ్యూనిటీ హాల్ కేటాయించాలన్నారు.రేపటి ఎన్నికల మేని ఫెస్టోలో బుడగ జంగాలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వు ఎస్సీ కులాలలో ఏ గ్రూపులో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.బుడగ జంగాల డిమాండ్లను నెరవేర్చని క్రమంలో ఉద్యమించడానికి సైతం తమ సిద్ధమని వారు డిమాండ్ చేశారు.

## భూత్పూర్ మున్సిపల్ పదోవార్డులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**భూత్పూర్,అక్టోబర్ 9,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణంలోని 5వ వార్డులో సోమవారం ఉదయం సీసీ రోడ్డు పనులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాంగౌడ్ శంకుస్థాపన చేశారు. ఇదే విధంగా పట్టణంలోని మూడో వార్డు గోప్పాపూర్ మైసమ్మ దేవాలయం వద్ద రు.10లక్షల వ్యయంతో నిర్మించే పార్క్,ఫెన్సింగ్ పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చీర్ల శ్రీనివాసులు



**గద్వాల ప్రతినిధి,అక్టోబర్ 9,ప్రభాతవార్త:** సోమవారం ఐడీఓసీ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) చీర్ల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఐడీఓసీ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు,ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు స్వీకరించారు.ప్రజావాణిలో మొత్తం (76) దరఖాస్తులు రాగా,ఆసరా పెన్షన్ కి సంబంధించి 6 దరఖాస్తులు,భూ సమస్యలు,ఇతర సమస్యల కు సంబంధించి 70 ధరఖాస్తులు వచ్చాయని,స్వీకరించిన వాటిలో కొన్నింటీని సత్యరమే పరిష్కరించారు.వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంటో వారికి తగిన పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి సి సుబ్రహ్మణ్యం,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,అక్టోబర్ 9,ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలోని భాగంలో సోమవారం ఉదయం డబల్ బెడ్ రూమ్,మల్టీపర్పస్ కమిటీ హాల్,నూతన బస్టాండ్,ఇంటిగ్రేడ్ మార్కెట్,ప్రభుత్వ జూనియర్ బాలికల కాలేజీలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది.అదేవిధంగా మెడకల్ కాలేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగినది.పత్రాలను అబ్దిదారులకు అందజేశారు,ఇండ్ల పట్టాలను,గృహలక్ష్మి పట్టాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి నిర్వాసితులకు ఇండ్ల పట్టాలను అందజేసిన ఎమ్మెల్యే,మైనార్టీ సంక్షేమ భాగంలో మైనార్టీ సోదరీ మణులకు కుట్టు మిషన్ల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది.

ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి నేడు ఎన్నికల నోటిఫికేషన్లు రావడం తో కొంతమందికి అందించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ని గర్వంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్,రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప,ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్,ఎంపీపీ ప్రతాప్ గౌడ్,వైస్ చైర్మన్ బాబర్,కౌన్సిలర్స్,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్‌రాములు,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు..

**◆ డిసెంబర్ 3న ఫలితాలు ◆ జిల్లాలో ఎన్నికల నియమావళి పాటించాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఐదు రాష్ట్రాలకు ఎన్నికల నియమావళి షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్‌లోని 3 నియోజకవర్గాల్లో సైతం ఎన్నికల షెడ్యూల్ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల షెడ్యూల్ వివరించడంతో పాటు ఎన్నికల నియమావళిని వివరించారు. ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న వెలువడుతుందని, నామినేషన్ దాఖలు చేసే చివరి తేదీ నవంబర్ 10న, నామినేషన్ స్క్రూటినీ నవంబర్ 13, నామినేషన్ విత్ డ్రా చేసుకునేందుకు చివరి తేదీ నవంబర్ 15న ఉంటుందన్నారు. నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించి కౌటింగ్ డిసెంబర్ 3న నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్‌లో వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులు అందరు ఎన్నికల నియమావళి కోడ్‌నిబంధనలుపాటించాలని సూచించారు. జిల్లాలో 6,87,592 మంది ఓటర్లు ఉన్నారని, నాగర్‌కర్నూల్ జిల్లాలో 793 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. 3 నియోజకవర్గాల్లో ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సిద్ధం చేశామని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో బ్యానర్లు, ప్లెక్సీలు తొలగించడం జరుగుతుందని, రాజకీయ నేతల విగ్రహాలకు మాస్కులు వేయడం, అఫిషియల్ వెబ్‌సైట్‌లలో నుంచి రాజకీయపరమైన ఫోటోలను తీసివేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వార్తలు ప్రచురించేటప్పుడు ఒకటికి రెండుసార్లు సరి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

చూసుకొని సరైన వార్తలు ప్రసారమయ్యేలా చూడాలని విలేకరులకు సూచించారు.ఎన్నికలకు సంబంధించిన ఓటుకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్న సీ విజిల్ ఆఫ్ ద్వారా సమస్యను తమ దృష్టికి తీసుకొని రావచ్చునన్నారు. ఎన్నికలపై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 24 గంటల పాటు హెల్ప్‌లైన్లు1950 అందుబాటులో ఉంచామని, వీటిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో నూతనంగా రెండు కొత్త మార్పులు వచ్చాయని, దివ్యాంగులు, సీనియర్ సీటిజన్లు తమ ఓటును ఇంటి నుంచి వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ పత్రాలు పొందే ఆయా కేంద్రంలో అప్పటికప్పుడే ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.మనోహర్‌రావు, అడిషన్లు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డీపీఆర్ఓ సీతారాం, నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

## రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించాలి

### -నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 09 ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున ఎన్నికల నియమావళి తక్షణం అమల్లోకి వస్తుందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ప్రకటించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించుకునేందుకు అందరు సహకరించాలని కోరారు. సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ముందుగానే అనుమతులు పొందాలని, అదే విధంగా ప్రకటనల కొరకు సైతం మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ద్వారా ముందస్తు అనుమతి పొందాలని సూచించారు. తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో తక్షణం మాడల్ కోడ్ కండక్ట్ అమల్లోకి వస్తుంని, ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని పొలిటికల్‌పార్టీ నేతలకు సూచించారు. ప్రకటనలు, కరపత్రాలు, ప్లెక్సీలు, బ్యానర్లు వేసుకునేక్రమంలో తప్పనిసరి అనుమతి పొందాలని సూచించారు. పబ్లిక్ మీటింగ్, కార్నర్ మీటింగ్ వంటి అనుమతుల కోసం నేరుగా లేదా ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అందుకుసువిధ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ ధరఖాస్తులు కూడా చేసుకోవచ్చునన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు సమానమైన హక్కులే పొంది ఉన్నారని, గడువు సమయం ముగిసిన ప్రచారం కొనసాగించే పార్టీలపై షాడో అబ్జర్వర్లు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని 3 నియోజక వర్గాల్లో 793 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, అందులో నిబంధనల ప్రకారం అన్ని సదుపాయాలను కల్పించామన్నారు. మొదటి సారి ఓటు నమోదు చేసుకున్న యువత తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించు కునేలా సదరు పార్టీ నేతలు, గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్ ఉపసంహరణ తేదీ వరకు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఉందని, అదే విధంగా ఓటరు మార్పు చేర్పులకు అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ కే.సీతారా మారావు, ఎంసీఎంసీ నోడల్ అధికారి పి.సీతారం, సీపీఎం జిల్లా కార్య దర్శి వర్ధం పర్వతాలు, సీపీఐ నాయకులు రామకృష్ణ, టీడీపీ నాయకులు బాలకృష్ణ, వైఎస్ఆర్‌టీపీ నాయకులు హుస్సేన్, బీజేపీ నాయకులు చందు, ఆయా పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్9,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించిన దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ పటిష్ఠంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవాలకు సభలకు ఎన్నికల కమిషన్ ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు.ఉద్యోగస్తులు ఎలక్షన్ కమిషన్ పరిధిలోకి వస్తున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.మొదటి 24 గంటలు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో అనుమతి లేని వాల్ రైటింగ్స్,పోస్టర్స్ కటౌట్స్ వంటివి ఉంటే వెంటనే తొలగించిన నివేదిక సమర్పించాలని కోరారు.ఇతర పబ్లిక్ ఆస్తుల పై ఉండే అనుమతి లేని పోస్టర్లు కటౌట్లు పోస్టర్ల వంటివి వెంటనే తొలగించాలని ప్రభుత్వ శాఖ అధికారులను సూచించారు.మండల ప్రజా పరి షత్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు తహసిల్దారులు ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా 24 గంటల నివేదిక 48 గంటల నివేదిక 72 గంటల నివేదిక ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నివేదించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రకటన వెలువడిన రోజు నుంచి ఎన్నికలు పూర్తయ్యేంతవరకు ప్రభుత్వ ఉద్యోగులు ఎవరికి సెలవులు ఉండవని తెలియజేశారు.జిల్లాలో ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో అనుమతి లేని పోస్టర్లు గోడల పై రాతలు క్యాలెండర్ల వంటివి తొలగించి 24 గంటల్లో జిల్లా ఎన్నికల అధికారికి నివేదిక సమర్పించాలని.ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన ఆర్.పి.యాక్ట్ కింద చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఆర్డీవో పద్మావతి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నవంబర్ 30 న అసెంబ్లీ ఎన్నికలు

- డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడి
- జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్9,ప్రభాతవార్త:** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఐదు రాష్ట్రాన్ని ఎన్నికల నియమావళి షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి నియోజకవర్గంలో సైతం ఎన్నికల షెడ్యూల్ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించి ఎనికల షెడ్యూల్ వివరించడంతో పాటు ఎన్నికల నియమావళిని వివరించారు.ఎలక్షన్ నోటిఫికేషన్ నవంబర్ 3న వెలువడుతుందని, నామినేషన్ దాఖాలే చేసే చివరి తేదీ నవంబర్ 10 ఉంటుందన్నారు. నామినేషన్ స్క్రూటీని తేదీ నవంబర్ 13,నామినేషన్ విత్ డ్రా చేసుకునేంతుకు చివరి తేదీ నవంబర్ 15 ఉంటుందన్నారు.నవంబర్ 30 ఎన్నికలు నిర్వహించి కౌంటిండ్ డిసెంబర్ 3న జరుగుతుందనీ షెడ్యూల్ వివరించారు.వనపర్తి జిల్లాలోని రాజకీయ పార్టీలు,రాజకీయ నాయకులు అందరూ ఎన్నికల నియమావళి కోడ్ నిబంధనలు పాటించాలని సూచించారు.వనపర్తి జిల్లాలో 265622 మంది ఓటర్లు ఉన్నారని, వనపర్తి నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సిద్ధం చేశామని తెలియజేశారు.ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును స్వేచ్ఛగాసద్వినియోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో బ్యానర్లు ఫ్లెక్సీలు తొలగించడం జరుగుతుందని, రాజకీయ నేతల విగ్రహాలకు మాస్కులు వేయడం ఆఫీషియల్ వెబ్సైట్లో నఉనండి రాజకీయపరమైన ఫోటోలను తీసివేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.వార్తలు ప్రచురించేటప్పుడు ఒకటికి రెండుసార్లు సరి చూసుకొని సరైన వార్తలు ప్రసారమయ్యేలా చూడాలని విలేకరులకు సూచించారు.ఎలక్షన్ కు సంబంధించిన ఓటుకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్నా సి విజిల్ ఆప్ ద్వారా సమస్యను తమ దృష్టికి తేవచ్చున ఈ సందర్భంగా సూచించారు.ఎన్నికల పై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 24 గంటల హెల్ప్ లైన్లు 1950 అందుబాటులో ఉంచామని వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నారాయణపేట అభ్యర్థిగా కుంభం శివకుమార్ రెడ్డికి టికెట్ కేటాయించాలి

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబర్9,ప్రభాతవార్త:** గెలిచే అభ్యర్థికి కాకుండా ఓడిపోయే అభ్యర్థికి టికెట్లు ఇవ్వొద్దని,ఇస్తే నియోజకవర్గంలో పార్టీ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని,పార్టీ నిర్వహించిన అన్ని సర్వేల్లో అనుకూలంగా ఉంటూ,నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల అభీష్టం మేరకు కుంభం.శివకుమార్ రెడ్డికి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు.సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు డిమాండ్ చేశారు. సోమవారం నాయారణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని బ్లాక్,మండల పట్టణ,పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో పాటు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో గత 20 ఏళ్లుగా నారాయణపేట నియోజకవర్గంలో నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవ చేస్తున్న కుంభం. శివకుమార్‌రెడ్డికి త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ల ఇవ్వాలన్నారు. గెలిచే వారికి కాకుండా నియోజకవర్గనికి సంభందం లేని వ్యక్తులకు,పార్టీ టికెట్ ఇస్తే పార్టీ ఓడిపోయే ప్రమాదం వుందన్నారు.గతంలో శివకుమార్ రెడ్డికి కాకుండా ఇతరులకు టికెట్ ఇవ్వడంతో డిపాజిట్ కోల్పోయి పార్టీ ఘెరపరాజయం పొందిందన్నారు.నారాయణపేట లో గెలిచే అభ్యర్థికి టిక్కెట్ ఇవ్వకుండా ఇతరులకు ఇస్తే వాటి ప్రభావం పీసీసీ అధ్యక్షుడు ఓడిపోతే రాష్ట్రంలో పార్టీ పరువు పోతుందన్నారు.టిక్కెట్ల కేటాయింపు



విషయంలో పార్టీ సరైన నిర్ణయం తీసుకోకుండా పేట టికెట్ ఓడిపోయే అభ్యర్థికి టికెట్ ఇస్తే నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీకి మాకుమ్మడిగా రాజీనామాలు చేసి శివకుమార్ రెడ్డిని ఇండిపెండెంట్ గా పోటీ చేయించి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.త్వరగా ఎదో ఒకటి తెల్చకపోతే వందల మంది కార్యకర్తలతో గాంధీ భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.సమావేశం అనంతరం కుంభం,శివకుమార్ రెడ్డి,నారాయణపేట అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని,డిమాండ్ చేస్తూ సంతకాలు చేసే తీర్మానం చేశారు.ఇట్టి తీర్మానంను ఏఐసీసీ పేదలకు పంపిస్తామని వారు తెలిపారు.ఆ కార్యక్రమంలో వివిధ మండలాల బ్లాక్,మండల అధ్యక్షులు శివరెడ్డి,సుధాకర్,ఎండి గౌడ్,శివకుమార్,విద్యాసాగర్ గౌడ్,కోట్ల రవీందర్ రెడ్డి,బాల్ రెడ్డి,కౌన్సిలర్ ఎండి,సలీం,లిఖి రఘు,రాజి రెడ్డి,ఖాజా, యూసుఫ్ తాజ్,మహిముద్ ఖురేషి,రవి నాయక్,సుధాకర్ రెడ్డి, సంపత్, యాదవ్‌కుమార్,బండి,గోపాల్ రెడ్డి,జలీల్,బండి ఆనంద్, అఖిల్, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహాపడి పూజకి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆర్థిక సాయం

**బాలానగర్,అక్టోబర్ 9,ప్రభాతవార్త :** బాలానగర్ మండలం పెద్దబావితండ గ్రామపంచాయతీ యందు పలు అభివృద్ధి కార్యక్రమాలు,ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,సేవాలాల్ భక్తుల కోరిక మేరకు రూ.25000 పడిపూజ కోసం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ఉమ్మడి తిరుమలగిరి ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్ రూ.12500,నేనావత్ శ్రీనివాస్ రూ.5000.సేవాలాల్ భక్తులకు ఇవ్వడం జరిగింది.ఈ రోజు జరిగిన పహడి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలంగాణ గిరిజన కోపరేటివ్ చైర్మన్ వాల్య నాయక్ డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని సేవాలాల్ మహారాజ్ యొక్క ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.ఇతర మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు,యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మంత్రి సమక్షంలో బిజెపి నాయకుల చేరిక



మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్9,ప్రభాతవార్త:** గత 30 ఏళ్లుగా బీజేపీ పార్టీలో ఉన్న జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఆగుపోగు కుమార్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గోర్ల బాబురావులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి.నిరంజన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ కండువాలు కప్పి సాదరంగ ఆహ్వానించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ,మంత్రి.నిరంజన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో స్వచ్ఛందంగా చేరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## బాధితులకు అండగా ఉండి భరోసా కల్పించాలి

### నూతన జిల్లా పిపీలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి



**వనపర్తి క్రైం,అక్టోబర్ 9,ప్రభాతవార్త:** ప్రభుత్వ పరంగా బాధితులకు అండగా ఉండి భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి విజ్ఞప్తి చేశారు.సీనియర్ న్యాయవాదులు గోపాల్‌రెడ్డి,బాలయ్య యాదవ్, రవీందర్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా ప్రభుత్వం నియమించింది.వారిని ఎస్పీ కి సీనియర్ పీపీ బక్షి చంద్రశేఖర్ సోమవారం పరిచయం చేసారు.ఈ సందర్భంగా ఎస్పీ నూతనంగా నియమితులైన పీపీలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.వనపర్తి జిల్లా కోర్టులకు సంబంధించి ప్రభుత్వం నియమించాలని కోరారు.సీనియర్ పిపీ బక్షి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కోర్టులలో పీపీలు కేసుల సత్వర పరిష్కారం,న్యాయ సహాయం అందించటంలో ముందుంటారని తెలిపారు. జిల్లా డీఎస్పీఆనంద్ రెడ్డి ఇతర పోలిసు అధికారులు పిపీలకు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులను సస్పెండ్ చేయాలి



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

**వనపర్తి క్రైం,అక్టోబర్9,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు.నకిలీ ఎల్ఆర్ఎస్‌లను సృష్టించి అవినీతికి పాలుపడుతున్న టౌన్ ప్లానింగ్ లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేసి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నాళ్లుగా రామ్ నగర్ కాలనీ నుండి రాజనగరం రోడ్డు వరకు ఇండస్ట్రియర్ ఏరియాగా ఉన్న దానిని ప్రజల అభ్యర్థన మేరకు తొలగించి నివాసయోగ్యం జోన్ గా మార్చే జీవోను మంత్రి నిరంజన్ రెడ్డి తీసుకువచ్చారని వివరించారు.కొందరు లైసెన్స్ సర్వేయర్లు,టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి ఆ జీవోన్లు తూట్లు పొడిచేలా,ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారని ఆరోపించారు.రాజనగరం రోడ్డులోని 137/బి లో మళ్లీ ఇండస్ట్రియల్ జోన్గా చూయించి నకిలీ ఎల్ ఆర్ ఎస్ రసీదులు సృష్టించి రూ.25 లక్షలు తీసుకుని రూ.12 లక్షలు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించేలా కమర్షియల్ బిల్డింగ్ పర్మిషన్ తీసుకోవడం జరిగిందన్నారు.ఇలా అనేక అక్రమాలకు పాలుపడుతున్నారని పేర్కొన్నారు.ప్రజలతో అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారుల భరతం పట్టాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.అవినీతికి పాల్పడిన వారి పై చర్యలు తీసుకోకుంటే ఆధారాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు కురుమూర్తి,గంధం సుమన్,రమేష్,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**వనపర్తి క్రైం,అక్టోబర్9,ప్రభాతవార్త:** పెబ్బేరు పురపాలక కేంద్రంలో 10వ వార్డుకు చెందిన కొప్పునూరు చిన్న మశన్న గత వారం రోజుల క్రితం మృతి చెందాడు.విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్,జిల్లా బిసి సెల్ నాయకులు బురామోని రాములు యాదవ్,టౌన్ ఉపాధ్యక్షులు రజక నరసింహులు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నేత మేఘారెడ్డికి కుటుంబ సభ్యులు సుల్తాన్,వైనమోని మహేష్ యాదవ్ తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్

**వనపర్తి క్రైం,అక్టోబర్9,ప్రభాతవార్త:** వనపర్తి పురపాలక కేంద్రంలో సోమవారం పలు అభివృద్ధి పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్ ప్రారంభించారు. మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో సీఎం స్పెషల్ డెవలప్మెంట్ నుంచి రూ.50 లక్షలు మంజూరైన నిధులతో పట్టణంలోని 30 వ వార్డు జంగిడి పురంలో సీసీ రోడ్ల,డ్రైనేజీ,బాలుర డిగ్రీ కళాశాల కాంపౌండ్ నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు,రాఘవేందర్,బారసా నాయకులు ఆగుపోగు కుమార్,బాబురావు,జంగిడి పురం కాలనీవాసులు రాములు,కురుమయ్య,రామ్ రెడ్డి,సూర్య,శేఖర్ రెడ్డి,బాలస్వామి, కాంతా రెడ్డి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

## కాకతీయనగర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**రామచంద్రాపురం, అక్టోబరు 9,ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో మెదక్ స్టీల్ వెనుకాల కాకతీయ నగర్ పార్కు ముందు సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజ చేసి పనుల నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన బస్తీ దర్శన్‌కాలనీలో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కాలనీ వాసులు వినతి చేశారని, కాలనీవాసుల కోరిక మేరకు సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 40లక్షలు మంజూరు చేయించి సోమవారం నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు.కాలనీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరయినట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు మంజూరు కానున్నాయని కాలనీ వాసులకు కార్పొరేటర్ వివరించారు. కాలనీ అభ్యున్నతికి సహకరిస్తున్న కార్పొరేటర్‌ను కాలనీ వాసులు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేంద్ర బాబు, సంజీవరెడ్డి, జిలాని ప్రతాప్‌రెడ్డ, సలీం, శంకర్ నాయక్, సిఎం మల్లేష్, రాములు, ఉమామహేశ్వర్, వెంకట్‌రావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కార్యవర్గం



సురారం గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గం

**సదాశివపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని సూరారం గ్రామ గౌడ సంఘం కార్యవర్గాన్ని సోమవారం గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ద నరసింహగౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. గ్రామ గౌడ సంఘం అధ్యక్షులుగా జి రాజయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా పెదనద నారాయణగౌడ్, డైరెక్టర్లుగా ప్రశణ్‌గౌడ్, ఎస్ ప్రసాద్ గౌడ్, జి యాదయ్య గౌడ్‌లను ఎన్నుకున్నారు. సంఘం అభ్యున్నతికి తమ వంతు సహకారం అందచేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా హామి చేసింది. కార్యక్రమంలో సంఘం నాయకులు కోవురి రఘు గౌడ్, కాశీగౌడ్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం

**రామచంద్రాపురం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం స్ప్రెడ్స్ శక్తి సదన్ ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావోలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని మానసిక వైద్య నిపుణులు జయశ్రీ హాజరై ఆరోగ్యంపై వివరించారు. మానసిన అనారోగ్యానికి దారి తీసేకారణాలు, మానసిక సమస్యల గురించి మహిళలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎంపవర్‌మెంట్ ఫర్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పల్లవి, శక్తి సదన్ ఇంచార్జి సుజాతలు మహిళలు, విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ విశాల, శక్తి సదన్ సభ్యులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని బయటకు తీయాలి : డిఇవో



పాపన్నపేట ఉన్నత పాఠశాలను తనిఖీ చేస్తున్న డీఈఓ రాధా కిషన్

**పాపన్నపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని బయటు తీయాల్సిన అవసరం ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని, డిఈఓ రాధాకిషన్ అన్నారు. సోమవారం పాపన్నపేట, యూసుఫ్‌పేట గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పరిక్షలు పూర్తికాగానే జవాబు పత్రాలను విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్ సౌకర్యం ఉందా అని ఆరా తీశారు. పాఠశాలలో కొనసాగుతున్న సమ్మేటివ్ వన్ పరీక్షలను తనిఖీ చేశారు. కార్యక్రమాల్లో ఏయంఓ సుదర్శన మూర్తి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పాఠశాల సిబ్బంది సిహెచ్ వెంకటేశం, చంద్రమోహన్, ప్రవీణ్, శశికుమార్, వీరేశం, నరేందర్, వేణుగోపాల్, యశోధా, సుకన్య, జరీనా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మేరా మిట్టి మేరా దేశ్



సంగారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** పట్టణంలో సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు సంగారెడ్డి అసెంబ్లి కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో సోమవారం మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని బైపాస్ దుర్గామాత ఆలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు జాతీయ జండాలను చేతపట్టుకుని నియోజకవర్గంలోని ఆయా మండలాలు, పట్టణాలు, బూత్‌ల నుంచి కలశాలలో సేకరించిన మట్టిని దేశ రాజదాని ఢిల్లీకి అమృత్ స్థూపం నిర్మించడానికి పంపనున్నట్లు పార్టీ అసెంబ్లి ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మాణిక్‌రావు, మనుమంత్‌రెడ్డి, పులిమామిడి రాజు, కొండాపురం జగన్, పాపయ్య, శ్రీనివాస్, రవి శంకర్, అంబదాస్ వేమారెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సా రెడ్డి, పెంటాగౌడ్, మురళీదర్‌రెడ్డి, నాయికోటి రమేష్, సుధాకర్, ఎల్లన్న, సాయి, రణదీర్‌రెడ్డి, అంబాదాస్ చిన్నా పటేల్, నల్ల నరసింహారెడ్డి, మీనా గౌడ్, అనిత, లక్ష్మి, సూర్యనాయక్, పవన్, ప్రవీణ్, యాదవ్, ఆదిత్య, రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాల అందజేత

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్ రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా ప్రొసిడింగ్ పత్రాలను ఎంపిపి బాలేశంగౌడ్, ఎంపిటిసి కావ్య దర్గయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పేద వారికి ఇంటి నిర్మాణంలో ఆర్థికంగా చేయూతనిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని అన్నారు. పేద వాళ్ళ సొంతింటి కల సాకారం నెరవేర్చిన గొప్ప నాయకుడు సిఎం కెసిఆర్ అని కొనియాడారు. ఖాళీ స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకునే వారికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ సయ్యద్ అజాం, వార్డు సభ్యులు భవాని చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు రాజు, చంద్రం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్‌ను మంజీరా జిల్లాగా ఏర్పాటు చేయాలి

### మంజీరా జిల్లా సాధన సమితి డిమాండ్



మాట్లాడుతున్న రహీమ్ పండరి అశోక్‌కుమార్

**నారాయణఖేడ్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్‌ను మంజీరా జిల్లాగా ఏర్పాటు చేయాలని అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్‌రహీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.పండరి, మంజీరా జిల్లా సాధన సమితి అధ్యక్షుడు తోర్నాల్ అశోక్‌కుమార్, జిల్లా కన్వీనర్ జీ. మల్లయ్యలు డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నారాయణఖేడ్‌ను మంజీరా జిల్లాగా ఏర్పాటుచేస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నారాయణఖేడ్ నుంచి సంగారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే దాదాపుగా 90 కిలో మీటర్ల దూరం వెళ్లాల్సి ఉంటుందన్నారు. 18 మండలాలతో నారాయణఖేడ్‌ను జిల్లాగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు అభివృద్ధి జరుగుతుందన్నారు. కామారెడ్డి, జిల్లా పెద్ద కోడుపుకల్,పిట్లం, నిజాంసాగర్, మెదక్‌జిల్లాలోని అల్లాదుర్గం,రేగోడు, పెద్దశంకరంపేట, అందోలు తాలుకాలోని వట్‌పల్లి, రాయికోడు, జహీరాబాద్‌తాలుకా నుంచి న్యాల్‌కల్, నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి మనూరు, నాగల్‌గిద్దా, సిర్గాపూర్, కల్హేర్, కంగ్టి, నిజాంపేట, తడ్కల్, నారాయణఖేడ్ మండలాలతో కూడిన 18 మండలాల కంటే ఎక్కువ నారాయణఖేడ్ మంజీరా జిల్లాకు అనుకూలంగా ఉన్నాయన్నారు. అన్ని పార్టీల నాయకులు కలిసికట్టుగా ఉండి నారాయణ ఖేడ్‌ను మంజీరా జిల్లాను ఏర్పాటుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడ ఎలాంటి ప్రాజెక్టులు లేక పోవడంతో ఇక్కడి ప్రాంత ప్రజలు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వలసలు వెళతారని చెప్పారు. ఎన్నికల ముందు నాయకులు ఎందరో వచ్చి నారాయణఖేడ్ ప్రాంతంలోఫ్యాక్టరీలు వేయిస్తామని చెప్పి ఓట్లు దండుకున్నారే తప్ప ఒక కంపెనీ కడా వేయలేదని వారు ఏద్దేవా చేశారు. ఇక్కడ జిల్లాను ఏర్పాటు చేస్తే మరింతగాను అభివృద్ధి జరిగే అవకాశాలుఉన్నాయని వారన్నారు.

ఇక్కడ జిల్లా కేంద్రం ఏర్పాటు చేస్తే జిల్లా కార్యాలయంలో 38 శాఖలతో ఏర్పాటుచేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుంద న్నారు. ఈ ప్రాంత ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్ని కులాల వారు పోరాడతామని నారాయణఖేడ్ ప్రాం తాన్ని జిల్లా కేంద్రం కోసం పోరాటం చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో శంకర్, ప్రసాద్, అశోక్, బీంసేన, ర్యాకల్ నారాయణ, సామేల్, సాధన సమితి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రహదారిని ప్రారంభిస్తున్న సర్పంచి లక్ష్మీ

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9,ప్రభాతవార్త:** మండల పరిధి మల్లుపల్లిలో సోమవారం సర్పంచి లక్ష్మి సీసీ రహదారి పనులను ప్రారంభించారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలోనే మౌలిక వసతుల కల్పన



మాట్లాడుతున్న పట్లోరి రాజు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9,ప్రభాతవార్త:** గ్రామాలలో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా బిఆర్ఎస్ పాలన సాగిందని, ఆ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి ద్వారా ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 15లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయని, ఖాజాపూర్, శాలిపేట, ఎస్ కొండాపూర్ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు, శాలీపేటలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి 5లక్షలు ఖాజాపూర్, సూరారంలో కబ్రిస్తాన్ ప్రహరిగోడ నిర్మాణానికి 5లక్షలు, గవ్వలపల్లి గిరిజన తండాకు బీటీరోడ్డు నిర్మాణానికి కోటి 16 లక్షల రుపాయలు, ఖాజాపూర్, కామారం గవ్వలపల్లి గిరిజన తండాలకు సీసీ రోడ్ల నిర్మా ణానికి 10లక్షల చోప్పున, మొత్తం ఆరుకోట్ల 90 లక్షల రుపాయల నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు గోపాల్, పోచయ్య, నాయకులు సత్యగౌడ్, సిద్దిరాంలు, లాలు నాయక్ పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



వడ్డేపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**రాయపోల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘు నందన్‌రావు కలిసి ప్రారంభించారు. ఎల్కల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని,వడ్డేపల్లిలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా నిర్మించిన వివిధ గదులతో పాటు నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని అలాగే ఎస్సీ కమ్యూనిటీ భవనాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్కల్ గ్రామ సర్పంచ్ శ్యామలకుమార్, వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, బిజెపి మండల అధ్యక్షులు వెంకట్‌గౌడ్, వివిధ పార్టీల సీనియర్ నాయకులు రాజిరెడ్డి, రాజాగౌడ్, మంకిడి స్వామి, ఇప్ప దయాకర్, శ్రీనివాస్‌గుప్తా, రేకుల మున్నా, చీరంజివి, గజ్వేల్ రాంచంద్రం, నీల స్వామి, తీగుళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం ఆర్. వెంకటాపూర్ గ్రామంలో అనారోగ్యంతో రాచపల్లి సుందరవ్వ (80) మృతిచెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త వెంకుగారి రాజిరెడ్డి ఆకుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అలాగే నిన్న రాత్రి ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి చనిపోయిన దీక్షిత్(6) కుటుంబాన్ని పరామర్శించి పదివేలరూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్పాహార పథకాన్ని పరిశీలించిన డిఈఓ

**మర్కుక్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన విద్యార్థులకు అల్పాహార పథకంను మండలకేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేసిన ఉప్మా, టమాటో పచ్చడిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డిఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు విద్యపై దృష్టిపెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉదయ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఐసిడిఎస్ అధికారిని వెంకటరత్నం, ఉపాధ్యాయులు భూజాత, రమేష్, వందన, పద్మారెడ్డి, నాగేశ్వరరావు, విద్యాధర్‌రెడ్డి, శ్రీనివాసరావు, రమణారావు, సంతోష, రజిని, సిద్దయ్య, వెంకటేశ్వర్లు, భ్రమరాంబ, పిఈటి రజనీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి

## భగీరథ నీటి వృధా



శాలిపేటలో నీటి ట్యాంకు నుండి వృధాగా పోతున్న మీషన్ భగీరథ నీరు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** మండల పరిధి శాలీపేట గ్రామంలో ట్యాంకు నిండినా ఎవరూ మోటారును ఆపకపోవడంతో మిషన్ భగీరథ నీరు వృధాగా పోతుందని గ్రామస్తులు తెలిపారు. నీరు వృధాగా పోకుండా పశువు కోసం నీటి తోట్టిని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

## కుల సంఘాల అభివృద్ధికి కెసిఆర్ కృషి

### ఎంపిటిసీల ఫోరం రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్



లైబ్రరీ ఆండ్ యూత్ బిల్డింగ్‌కు భూమి పూజ చేసిన నాయకులు

**కొండపాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** కుల సంఘాలను ప్రోత్సహిస్తు వారిని అభివృద్ధి పథంలో నడపడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నడని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. సోమవారం కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ దేవి రవీందర్‌తో కలిసి లైబ్రరీ ఆండ్ యూత్ బిల్డింగ్‌కు, గౌడ సంఘం భవనంకు, ముద్దిరాజు సంఘం భవనాలకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాలు బలోపేతమై ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. గ్రామంలోని విద్యార్థులు తమ సమయన్ని వృధా చేయకుండా లైబ్రరీకి ప్రతిరోజు వెళ్లి పేపర్లు చదువుతు, పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. లైబ్రరీలను సద్వినియోగం చేసుకుంటే ఎలాంటి ఉద్యోగాలనైన సాధించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ నాయకులు కొల సద్గుణ, నూనె కుమార్, చింతల సాయిబాబా, ర్యాగల్ల దుర్గయ్య, కనకసేన, బాల బ్రహ్మం, వంగ శ్రీనివాస్, సున్నం భాస్కర్, దర్గయ్య, కనకయ్య, సైలాబ్, లింగం, కొల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాలకు మేలు : ఎమ్మెల్సీ



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**కొండపాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వంలో హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని మాత్‌పల్లిలో సర్పంచ్ బచ్చలి మహిపాల్ ఆధ్వర్యంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్‌తో కలిసి గృహలక్ష్మి ప్రొసిడింగ్స్, బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలు ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం రూ॥ 3 లక్షలు ఇస్తుందన్నారు. మతాలతో సంబంధం లేకుండా అన్ని మతాల వారికి వారి వారి పండుగలకు బట్టలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తున్నడని వివరించారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడం కోసం మరోసారి సీఎం కేసీఆర్‌ను గజ్వేల్ నుండి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్, మామిడి కృష్ణ, ఉప సర్పంచ్ బట్టు లక్ష్మి నర్సింహ్మారెడ్డి, అశా వర్కర్ లావణ్య, అంగన్‌వాడి టీచర్లు కనకవ్వ, మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్, సిఎ, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

**అక్కన్నపేట, అక్టోబరు 9,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం అనారోగ్యంతతో దోరం కొమురవ్వ అనే మృతిచెందగా వారి కుటుంబాన్ని అల్‌ఇండియా బంజారా సేవాసంఘం అధ్యక్షులు ధరావత్ తిరుపతినాయక్ పరామర్శించి వారి కుటుంబానికి ఐదువేల రూపాయలను అందచేసారు.ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షులు అర్జున్‌నాయక్,ధరావత్ లింగ్యానాయక్,భీక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు

### -మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి

**గజ్వేల్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి సూచించారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు ఆందోళన నిర్వహించగా వారిని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్‌లు కలిసి ఎటువంటి అపోహలు వద్దని, అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, కొన్ని అనివార్య కారణాల వల్ల డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పంపిణీ జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, గతంలో అధికారుల ముందు లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, వారికి ఖచ్చితంగా డబుల్ బెడ్‌రూం అందజేస్తామన్నారు. ఇట్టి విషయంపై మరోసారి జిల్లా కలెక్టర్, మంత్రి హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్ళి త్వరగా న్యాయం జరిగేవిధంగా చూస్తామని పేర్కొన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు అపోహలకు గురికావద్దన్నారు. వారితో పాటు కౌన్సిలర్ పంబాల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు నచ్చజెప్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



చల్లగిద్దా తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## సిఎం కెసిఆర్‌తోనే ఖేడ్‌కు మహార్దశ: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్‌తోనే నారాయణఖేడ్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మండలం ర్యాకల్, తుర్కాపల్లి, తుర్కాపల్లితండా, చల్లగిద్దా తండాలో నూతనంగా నిర్మించిన ఎస్‌డీఎఫ్ రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనాన్ని, రూ.35 లక్షల ద్వారా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి తండాకు మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటిని అందిస్తున్న ఘనత బిఆర్ఎస్‌దేనన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుశీల రమేష్ చౌహాన్, ఎంపీపీ చాందీబాయి, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను విమర్శించడం కాంగ్రెస్‌కు తగదు



మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

**ఝరాసంగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిసిలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని రాష్ట్ర రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ నాయకులు కొల్లూరు రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రజక సంఘం నాయకులతో కలిసి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కొందరు రజకులు రజకులపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మోడ్రన్ దోబిఘాట్లు నిర్మించి అవసరమైన మౌలిక వసతులు కల్పించి విశ్రాంతి గదులను సైతం ఏర్పాటు చేసిన ఘనత బిఆర్‌ది కాదా అని ప్రశ్నించారు. జహీరాబాద్ పట్టణంలో 2 కోట్ల రూపాయలతో మోడ్రన్ దోబీఘాట్‌ను నిర్మించారన్నారు. లాండ్రి షాప్‌లకు ఉచిత కరెంటును ఇస్తున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. జహీరాబాద్ పట్టణంలో రజక సంఘం భవనం కోసం స్థలంతో పాట భవన నిర్మాణానికి 20లక్షల రూపాయలు కేటాయించారన్నారు. రాష్ట్ర రాజదాని హైద్రాబాద్ నగరంలోని బోడుప్పల్‌లో రజక భవనం కోసం 3 ఎకరాల స్థలంలో పాటు భవన నిర్మాణానికి 5 కోట్ల రూపాయలను కేటాయించిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వనంపల్లి శివన్న, నాగన్న, మహేష్, సుభాష్, యాదయ్య, శ్యామ్, రాజు, నర్సింలు, చంటి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి ఎస్ఐగా సురేష్

**మునిపల్లి, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మునిపల్లి పోలీసు ఠాణా ఎస్ఐగా సురేష్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన రాజశేఖర్ పుల్కల్ పోలీసు ఠాణాకు బదిలీపై వెళ్లగా కోహీర్ పోలీసు ఠాణా ఎస్ఐగా సేవలు అందించిన సురేష్ మునిపల్లి ఠాణాకు బదిలీపై వచ్చారు. ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌కు పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## సివిల్ కానిస్టేబుల్‌లను సన్మానించిన రజక సంఘం

**ఝరాసంగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన బసయ్యస్వామి, అఖిల్ కుమార్ రాథోడ్‌లను రజక సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామానికి చెందిన బసయ్యస్వామి, మండలంలోని సిద్దాపూర్ తండాకు చెందిన అఖిల్ కుమార్ రాథోడ్‌లు కానిస్టేబుల్ అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొల్లూర్ రాజ్‌కుమార్, వనంపల్లి శివన్న, నాగన్న పాల్గొన్నారు.

## స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాల్సిందే



చిన్నశంకరంపేటలో పరిశ్రమ వద్ద ధర్నా నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పరిసర ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు డిమండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పారిశ్రామిక వాడలో ఓ పరిశ్రమ ముందు ధర్నా నిర్వహించారు. యజమాన్యం స్థానికులకు కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని, స్థానికులకు పరిశ్రమ లోపలికి కూడ రానివ్వడం లేదన్నారు. వారం రోజుల్లో స్థానికులకు ఉద్యోగాల్లో తిసుకోక పోతే పరిశ్రమ ముట్టడి కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గణేష్ నాయక్, మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు మూర్తి శంకర్, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు మంజూల, శివలక్ష్మీ, స్వామి, మహేందర్, శ్రీను, నర్రా ఎల్లం మధు, రవీందర్, బాబు, సురేష్, మహేష్, నరేష్, నందు, స్వామి, వినోద్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు,బలహీన వర్గాలు అభివృద్ధి జరుగుతుందని, పట్టణ సర్పంచి రాజిరెడ్డి, జిల్లా నాయకులు ఆవుల గోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధి సూరారంలో గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ భారి మెజార్టీతో గెలిపిస్తారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఎమీ లేదని, కాంగ్రెస్ పార్టీ ఒక్క అవకాశం ఇచ్చి చూడాలన్నారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామన్నారు. అధికారంలోకి రాగానే రైతులకు 2లక్షల రుణమాఫీ, మహిళలకు రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే వంట గ్యాస్ వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9,ప్రభాతవార్త:** మండల పరిధి రుద్రారం గ్రామానికి చెందిన యాదగిరి అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని పంపగా సర్పంచి లక్ష్మణ్ బాధిత కుటుంబానికి అందించారు. పాలకవర్గ సభ్యులు ఉన్నారు.